తెలుగుదేశం
రాష్ట్ర కార్యాలయం

యన్.టి.ఆర్.భవన్,
రోడ్ నెం.2, బంజారా హిల్స్,
హైదరాబాదు - 500 033.

తేది : 07-05-2010

## పత్రికా ప్రకటన

సివిల్ సర్వీసెస్ -2009 పరీక్ష ఫలితాల్లో రాష్ట్రానికి చెందిన పలువురు యువతీ యువకులు జయకేతనం ఎగురవేయడం హర్షణీయమని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రశంసించారు. అనంతపురం జిల్లా గుత్తికి చెందిన భరత్ గుప్తా రాష్ట్రంలోనే మొదటి ర్యాంకులో నిలవడం అభినందనీయమన్నారు. అనంతపురం, విశాఖపట్టణం, కడప, గుంటూరు, కర్నూలు, నల్గొండ, శ్రీకాకుళం, ఖమ్మం, విజయనగరం, ప్రకాశం, నెల్లూరు, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు సివిల్ సర్వీసెస్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. వీరు భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి.. రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

యల్.వి.యస్.ఆర్.కె.ప్రసాద్
(ఎల్.వి.యస్.ఆర్.కె.ప్రసాద్)
మీడియా కమిటీ ఛైర్మన్

ఫోన్స్ : 040-30699999, ఫ్యాక్స్ : 040- 23542108